# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **పన్నుల వసూళ్లలో చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు అధికారులను ఆదేశించారు.**
2. **తెలంగాణ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**
3. **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు**
4. **ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.**
5. **తెలంగాణలో రైతుభరోసా పథకం కింద 6 వేలరూపాయల చొప్పున పెట్టుబడి సహాయం అందజేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.**

==========================

పన్నుల వసూళ్లలో చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సమీక్ష సమావేశం నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పన్ను చెల్లింపులకు సంబంధించి ఉన్న సమాచారాన్ని విశ్లేషించాలని సూచించారు. ఎగవేత దారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి కూడా పునరాలోచన చేస్తామని స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వ శాఖలు చేసే పన్ను వసూళ్లకు సంబంధించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

--------------------------

తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అంశం పై అఖిలపక్ష పార్లమెంట్ సభ్యులతో సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను సంప్రదిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటి ప్రయోజనాలు పరిరక్షించుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్ ..27 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కేంద్ర ప్రభుత్వ 11 ఏళ్ల పాలనపై గత రాత్రి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా ,ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్యం, యువతకు ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా కేంద్రమంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 27 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి శాసన సభ నియోజకవర్గంలో 175 అభ్యాస నైపుణ్య పాఠశాలలను ఏర్పాటు చేయనున్నామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఢిల్లీలో పర్యటిస్తున్న మంత్రి గత సాయంత్రం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను కేంద్ర మంత్రికి వివరించారు. జూలై 5న జరిగే పేరెంట్స్- టీచర్స్ మీట్ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆహ్వానించారు. అనంతరం న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌ను కలిసి కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు.

---------------------------

ప్రతి ఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 520 మంది పోటీల్లో పాల్గొనగా విజేతలుగా ఎంపికైన 193 మందికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,

వాయిస్ .. 27 సెకన్లు

---------------------------

తెలంగాణలో రైతుభరోసా పథకం కింద ఎకరాకు 6 వేలరూపాయల చొప్పున పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రంలో 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా మూడవ విడత నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు 77 వేల కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నామని మంత్రి వివరించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఈ నెల 21 న నిర్వహించనున్న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. విశాఖపట్నంలో యోగా ఏర్పాట్లను కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఆయన నిన్న పరిశీలించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ, భద్రత కోసం

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 12 వందలకుపైగా సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలుపుతూ,

వాయిస్ 24 సెకన్లు

---

ప్రముఖ ధ్వని అనుకరణ కళాకారులు, డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ వర్ధంతి ఈరోజు, ఎంతోమంది ప్రముఖుల, రాజకీయ నాయకుల గళాలను అతి సునాయాసంగా అనుకరించిన ఆయన.. తెలంగాణాలోని వరంగల్‌లో 1932 డిసెంబర్ 28న జన్మించారు. ధ్వని అనుకరణ, మిమిక్రిలకు గాను కళా ప్రపూర్ణతో సహా పలు పురస్కారాలను, పద్మశ్రీ పురస్కారాన్ని బనేరెళ్ళ వేణుమాధవ్ అందుకున్నారు. ఆయన 2018 జూన్ 19వ తేదీన ఆయన తుది శ్వాస విడిచారు. కాగా... నేరెళ్ళ గౌరవార్ధం ఆయన పుట్టినరోజు డిసెంబర్ 28ని ప్రపంచ మిమిక్రీ దినోత్సవంగా జరుపుకోవడం విశేషం.

---

కేంద్ర సాహిత్య అకాడమీ 2025 బాలసాహిత్య, యువ పురస్కారాలను ప్రకటించింది. మొత్తంగా 24 భాషల్లో ఉత్తమ రచనలను ఈ అవార్డులకు ఎంపిక చేసింది. తెలుగు భాషకు సంబంధించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుకు చెందిన గంగిశెట్టి శివకుమార్ రచించిన 'కబుర్ల దేవత' కథల పుస్తకానికి కేంద్ర బాల సాహిత్య పురస్కారం లభించింది. విశాఖపట్నంకు చెందిన ప్రసాద్ సూరి రచించిన మైరావణ నవల సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైంది. ఈ పురస్కార విజేతలకు త్వరలో ఢిల్లీలో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. దీనికింద గ్రహితకు జ్ఞాపికతో పాటు 50వేల రూపాయల నగదును అందిస్తారు.

---

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...24 సెకన్లు

======================